క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



దుగ్గొండి : మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బత్తిని అనిల్, ప్రధాన కార్యదర్శిగా వేముల సాయిప్రసాద్, కోశాధికారిగా మామునూరి ప్రవీణ్, గౌరవ అధ్యక్షుడిగా వేముల రాజు, కన్వీనర్‌గా పైడిమల్ల కోటయ్య ఎన్నికయ్యారు. మండ కార్తీక్‌గౌడ్, పడాల మురళి, కొరు శ్యాం, భాస్కర్, అఖిల్, విజేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

నర్సంపేట : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం దాసరిపల్లి గ్రామానికి చెందిన మెరుగు మల్లయ్య బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

ఇంటింటికీ కాంగ్రెస్..



దుగ్గొండి : మండలంలోని ముద్దునూరు గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్న పథకాలను వివరించారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని అభ్యర్థించారు. వేముల ఇంద్రదేవ్, నరిగె ప్రవీణ్‌కుమార్, గోర్కటి నవీన్, అఖిల్, శ్రవణ్, సంపత్, అజిత్, శ్రీకాంత్, ఆనందం, గ్రామపార్టీ అధ్యక్షుడు పసుల సదానందం, బొల్లెపల్లి చేరాలు, మోటపోతుల కృష్ణ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



చెన్నారావుపేట / నల్లబెల్లి : ఈనెల 27న సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో నర్సంపేట డివిజన్‌లో నిర్వహించే ప్రజా యుద్ధనౌక గద్దర్, ప్రజాస్వామిక ఉద్యమ నాయకుడు జహీర్ అలీఖాన్ యాదిసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు, అణగారిన కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పరికి కొర్నెల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో శుక్రవారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సభకు కవులు, కళాకారులు, అన్ని వర్గాల ప్రజలు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ జవహర్‌లాల్, శ్రీను, రమేష్, నర్సయ్య, కుమారస్వామి, రాజు, కిషన్ నాయక్, సురేష్, శ్రీను ఉన్నారు.

రీనాకు ఎంబీబీఎస్ సీటు



గీసుకొండ : మండలంలోని బొడ్డుచింతలపల్లికి చెందిన కేదాసి రీనా కరీంనగర్‌లోని ప్రతిమ వైద్య కళాశాలలో కన్వీనర్ కోటాలో సీటు సాధించింది. సామాజిక సేవా దృక్పథంతో వైద్య వృత్తిలో పేదలకు సేవలు అందిస్తానని ఆమె పేర్కొంది. ఈ సందర్భంగా రీనాను గ్రామస్తులు, బంధువులు అభినందించారు.

'దళితబంధు ఎంపికలో ఇష్టారాజ్యం'

చెన్నారావుపేట : మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామంలో దళిత బంధు పథకం ఎంపికలో అధికార పార్టీ నాయకులు, సర్పంచ్ భర్త ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మేకల పెద్ద స్వామి, మాదాసి దేవేందర్ అన్నారు. ఈ మేరకు స్థానిక గ్రామ పంచాయతీ ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీలో ఉంటేనే దళిత బంధు ఇస్తామనడం సరికాదన్నారు. కార్యక్రమంలో దళితులు మాదాసి రమేష్, సునీల్, రాజేందర్, చింటు తదితరులు ఉన్నారు.

భూదానం



ఖానాపురం : మండలంలోని బుధరావుపేట గ్రామంలో శ్మశాన వాటిక నిర్మాణానికి స్థలాన్ని శుక్రవారం దానం చేశారు. గ్రామానికి చెందిన రాములు శ్మశాన వాటికకు మూడు ఫీట్ల దారిని, నర్సప్పకుంట పరిధిలో గల 8గుంటల భూమిని గ్రామానికి చెందిన మరికొంత మంది దాన పత్రాలను సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్‌కు అందజేశారు. దీంతో పంచాయతీ పాలక వర్గ సభ్యులు దాతలను అభినందించారు.

నల్లబెల్లి: కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



ఖానాపురం: శివాలయంలో..



గీసుకొండ: లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో..



భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

జిల్లావ్యాప్తంగా ఆయా మండలాల్లోని పలు గ్రామాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు వివిధ ఆలయాల్లో వరలక్ష్మి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో కుంకుమ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పూజారులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



నెక్కొండ: రామాలయంలో వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళలు



సంగెం: అభయాంజనేయస్వామి ఆలయంలో..



సంగెం: వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న ఎంపీపీ



రాయపర్తి: మైలారం రామాలయంలో..

పత్తిలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

పర్వతగిరి : పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటిస్తూ పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవాలని పర్వతగిరి ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ మేనేజర్ శ్రీధర్ సూచించారు. ఈ మేరకు మండలంలోని ఏబీతండాలో ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా సహకారంతో శుక్రవారం రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఎరువులు, పురుగు మందులు వాడి నేల, పర్యావరణం కలుషితం కాకుండా బీసీఐ రైతులు చూడాలన్నారు. పూర్వీకులు ఎలాంటి భూమి ఇచ్చారో మనం కూడా భవిష్యత్ తరాలకు అలాంటి సారవంతమైన భూమిని అందించాలన్నారు. బెట్ట వాతావరణ పరిస్థితుల్లో పంటకు పైపాటుగా 19:19:19 వేయాలని సూచించారు. పంటకు నీరు అందించే సమయంలో సాలు విడిచి సాలు పద్ధతి పాటించాలని చెప్పారు. మందు పిచికారీ చేసే సమయంలో రక్షణ దుస్తులు ధరించాలని, ఖాళీ పురుగు మందు డబ్బాలను గ్రామంలోని డంపింగ్ యార్డులో వేయాలన్నారు. నేల కోతకు గురయ్యే ప్రదేశాల్లో మొక్కలు నాటుకోవాలని, మొక్కలను కూడా సంస్థ నర్సరీ నుంచి రైతులకు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీయూ మేనేజర్, హిమవర్షిణి, నవజీవన్ సొసైటీ డైరెక్టర్ మాలోత్ గోపి, సంస్థ సిబ్బంది జాటోత్ భద్రు, కందికట్ల సైకిలాబ్‌బాబు, బెల్లం వేణు, బక్కి రాజు, మమత, రైతులు పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం



దుగ్గొండి : అక్రమంగా గుడుంబాను సరఫరా చేస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలోని శుక్రవారం సాయంత్రం జరిగింది. తొగర్రాయి గ్రామ సమీపంలో జరిగిన తనిఖీలలో నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ చంద్రు 15లీటర్ల గుడుంబా రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. నిందితుడి నుంచి గుడుంబాను స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

యువకుల ఔదార్యం

వర్ధన్నపేట : వర్ధన్నపేటలో జాతీయ రహదారిపై గుంత ఏర్పడగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గ్రహించిన కొందరు యువకులు గుంతలో సిమెంట్ కంకర వేసి దానిని పూడ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి చేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. యువకులకు ఉన్న శ్రద్ధ అధికారులకు, పాలకులకు లేకపోవడం పట్టణ వాసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

వల్మిడి సీతారాములోరిని దర్శించుకోవాలి

రాయపర్తి : సెప్టెంబర్ 4న వల్మిడిలో సీతారాముల ప్రతిష్ఠ కార్యక్రమానికి తరలిరావాలని కోరుతూ శుక్రవారం మండలంలోని కొండాపురం, గట్టికల్, ఊకల్, బాలాజీతండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్, చిన్నజీయర్‌స్వామి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఇంటింటికి బొట్టుపెట్టి ఆహ్వానించారు.

బ్రిడ్జి నిర్మాణానికి సర్వే



చెన్నారావుపేట : మండలంలోని తిమ్మరాయునిపహాడ్, రంగాపురం గ్రామాల మధ్యలోని మున్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి సీఆర్‌ఆర్ ద్వారా రూ.7 కోట్ల నిధులు మంజూరు కావడంతో ఏఈ మనితేజ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.

ఖానాపురం : మండలంలోని ధర్మారావుపేట శివారులో పాకాల వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు శుక్రవారం సర్వే చేపట్టారు. ఖానాపురం, చెన్నారావుపేట మండలాలను కలిపే విధంగా బ్రిడ్జి నిర్మాణం అవసరం ఉంది. దీంతో బ్రిడ్జి నిర్మాణానికి రూ.7కోట్ల వ్యయాన్ని అంచనా వేశారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

నర్సంపేట : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్, గురుకుల పాఠశాలకు సొంత భవనాల ఏర్పాటు చేయాలని ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, యూఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ డిమాండ్ చేశారు. ఏబీఎస్‌ఎఫ్, యూఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఫీజు రీయింబర్స్‌మెంట్ వచ్చే విధంగా కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మార్త నాగరాజ్, రవి పాల్గొన్నారు.

ఆర్థికసాయం

పర్వతగిరి : మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన భాగవతుల భాస్కరచార్యులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా సహృదయ సేవా సమితి సభ్యులు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. వడ్లకొండ దయాకర్, పసునూరి వినీష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పశువులను రక్షించుకోవాలి

సంగెం : మండలంలోని కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం పశువులకు ముద్ద చర్మం, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మండల పశువైద్యుడు బాణ్య నాయక్ వేశారు. రైతులు తమ పశువులకు ముందు జాగ్రత్త చర్యగా టీకాలు వేయించి వ్యాధులబారి నుంచి రక్షించుకోవాలని కోరారు. వాసం సాంబయ్య, గోపాల మిత్ర కమలాకర్ రైతులు పాల్గొన్నారు.

పరామర్శ

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన వజ్జెంతి పెద్ద సాంబయ్య అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. కాగా శుక్రవారం పెద్ద సాంబయ్య మృతదేహం వద్ద మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

క్రీడా సంఘాల ప్రతినిధులు..



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామంలో ఒలింపిక్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు దుపాకి సంతోష్‌కుమార్ తండ్రి భిక్షపతి ఇటీవల మృతి చెందారు. కాగా శుక్రవారం ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి బైరబోయిన కైలాస్‌యాదవ్, జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, జేఎస్‌ఎస్ హ్యాండ్‌బాల్ కోచ్ విష్ణువర్ధన్, కబడ్డీ కోచ్ శంకర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అర్హులకు అందని బీసీ బంధు

నెక్కొండ : మండలం నుంచి బీసీ బంధు పథకం కింద 963 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 42 మందికి మాత్రమే రూ.లక్ష ఆర్థిక సాయం కింద ఎంపిక చేసి, చేతులు దులుపుకున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ బంధు కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పథకం వర్తింప జేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో రావుల హరీష్‌రెడ్డి, పెండ్యాల హరిప్రసాద్, రఘు, బండి శివకుమార్, మండల, పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన దళితులకు న్యాయం చేయాలి

చెన్నారావుపేట : దళితులకు దళిత బంధు, బీసీ కుల వృత్తిదారుల కార్పొరేషన్ నుంచి రుణాలు మంజూరులో అవకతవకలు జరిగాయని కలెక్టర్ స్పందించి అర్హులకు న్యాయం చేయాలని జల్లీ గ్రామానికి చెందిన తొగరు చెన్నారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట దళిత బంధు, బీసీ కుల వృత్తులకు, దళితులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో మూడు రోజుల పాటు చేపట్టిన దీక్షలు శుక్రవారం ముగిసింది.

'చౌకబారు ఆరోపణలు తగదు'

చెన్నారావుపేట : నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై చౌకబారు ఆరోపణలు చేస్తే సహించబోమని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ నుంచి సస్పెండైన ఓ వ్యక్తి సంక్షేమ పథకాల ఎంపికలో అవకతవకలు ఉన్నాయనే కారణంతో దీక్షలు చేస్తు తమ నాయకుడిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడన్నారు. సంక్షేమ పథకాల ఎంపికలో లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకోని రావాలన్నారు. ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నర్సంపేట రూరల్ : తమకు ప్రభుత్వం కమీషన్ పెంచాలని మీసేవ నిర్వాహకులు సంతోష్‌కుమార్, సలీం జాఫర్, మోహన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేట తహసీల్దార్ విశ్వప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మీసేవ ద్వారా 2017 డిసెంబర్ నాటికి 10 కోట్ల లావాదేవీలు జరగటంతో ఐటీ రంగానికి కేంద్ర స్థాయిలో గుర్తింపు వచ్చిందే తప్పా రూ.10 కోట్ల లావాదేవీలు చేసిన వారికి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. రైతులకు రుణం పొందేందుకు పహాణీలు, ఆర్ఓఆర్, సర్వీస్‌లు పునరుద్ధరించి కమీషన్‌లను పెంచాలని కోరారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు ప్రవీణ్, పూర్ణచందర్, శివకుమార్, సంజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మీ సేవ కేంద్రాల నిర్వాహకుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం వర్ధన్నపేట తహసీల్దార్ విజయసాగర్‌కు మీ సేవ నిర్వాహకులు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా తమకు కమీషన్ పెంచాలని, కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నరేష్, రాంప్రసాద్, దేవరాజ్, ప్రదీప్, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని మీసేవ జేఏసీ కమిటీ బాధ్యులు ములుక ఐలయ్య, సబ్బని రవి కోరారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్‌కు శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదేళ్లుగా కమిషన్‌లు పెంచక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కరెంట్ బిల్లులు, నెట్‌వర్క్ బిల్లులు పెరిగాయన్నారు. స్టేషనరీ ధరలు కూడా పెరిగాయని, అనేక రకాల సర్వీసులు మీ సేవ నుంచి తొలగించడం జరిగిందన్నారు. ఉచిత విద్యుత్ అందించాలని, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, ప్రసాద్, గోపిచంద్ ఉన్నారు.



చెన్నారావుపేట: వినతి పత్రం అందజేస్తున్న నిర్వాహకులు



నర్సంపేట రూరల్‌లో..

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



నర్సంపేట: క్షీరాభిషేకం చేస్తున్న కౌన్సిలర్



వర్ధన్నపేట: క్షీరాభిషేకం చేస్తున్న గిరిజనులు

నర్సంపేట : నర్సంపేట పట్టణ అభివృద్ధికి టీయూఎఫ్ఐడీసీ నిధులు ద్వారా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రూ.20కోట్లు మంజూరు చేయించారని 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమలసదానందం అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కొల్లాపురం రాజేష్, కుసుంబ నిరంజన్, కొల రమేష్, మల్యాల సుమన్ పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు..

వర్ధన్నపేట : తమ తండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించినందుకు కృతజ్ఞతగా వర్ధన్నపేట పట్టణ పరిధిలోని దుబ్బతండా గిరిజనులు ఎమ్మెల్యే అరూరి రమేష్, సీఎం కేసీఆర్ చిత్రపటాలకు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. తండాలో అంతర్గత సీసీ రోడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, నూతన సీసీ రోడ్ల నిర్మాణం, అదే విధంగా 15 కేవీ నుంచి 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు, భగీరథ పైపు లైన్ వేస్తామని ఎమ్మెల్యే రమేష్ గురువారం తండా వాసులకు హామీ ఇచ్చారు. దీంతో తండా వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ శుక్రవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞత చాటుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అంగోత్ అరుణ, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

నర్సంపేట రూరల్ : అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహారాములు అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి శుక్రవారం కలెక్టరేట్ ముట్టడికి పిలుపునివ్వగా బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని గొప్పలు చెప్పి గద్దెనెక్కిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క పేద వాడికి ఇళ్లు నిర్మించి ఇవ్వలేదని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారనే విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేసు శ్రీనివాస్, బాల్నె జగన్, కొంపెల్లి రాజేందర్, గూడూరు సందీప్, ఠాకూర్ విజయ్‌సింగ్, సామల ప్రవీణ్ కుమార్, కోమాండ్ల సప్తగిరి, ఠాగూర్ రవీందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన బొలెరో

- తల్లీకుమారుడికి తీవ్ర గాయాలు

సంగెం: రోడ్డు ప్రమాదంలో తల్లీకుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. గీసుకొండ మండలం బాలయ్యపల్లికి చెందిన తల్లీకుమారుడు కమాన్ కవిత, నితిన్ తిమ్మాపూర్‌లోని బంధువుల ఇంటికి శుక్రవారం ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. రైల్వేలైన్ పనుల కోసం సిమెంట్ బస్తాలు వేసుకుని వెళ్తున్న బొలేరో వాహనం సంగెం అంబేడ్కర్ సెంటర్ వద్దకు రాగానే అదుపు తప్పి వెనుక నుంచి బైక్‌ను ఢీకొంది. సుమారు 25 మీటర్ల దూరం ద్విచక్రవాహనంతోపాటు తల్లీకుమారుడిని ఈడ్చుకుని వెళ్లింది. ఈ సంఘటనలో కవిత, నితిన్‌కు తీవ్రగాయాలు కాగా ఆటోలో ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నట్లు తెలిపారు. బొలేరో వాహనాన్ని యూపీకి చెందిన రాంచంద్ అనే డ్రైవర్ నడిపినట్లు తెలిసింది. ప్రమాదానికి కారణమైన బొలేరో వాహనాన్ని, ద్విచక్ర వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



తీవ్రంగా గాయపడిన కవిత

బహుజన యోధుడు సర్వాయి పాపన్న



పాపన్న విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహిస్తున్న మోకుదెబ్బ నాయకులు

సబహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నర్సంపేట పట్టణంలో సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు పాకాల సెంటర్లో గతేడాది ఏర్పాటు చేసిన పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్ఠాపన శుక్రవారం నాటికి సంవత్సరం పూర్తి కావడంతో విగ్రహ కమిటీ, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ ఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల క్రితమే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బహుజన వాదులందరినీ ఏకం చేసి రాజ్యాధికారాన్ని దక్కించుకున్న ఘనత పాపన్నకే దక్కుతుందన్నారు.

వర్ధన్నపేట బరిలో డాక్టర్ రామకృష్ణ

హన్మకొండ చౌరస్తా/వర్ధన్నపేట : వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పెరుమాండ్ల రామకృష్ణ హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శుక్రవారం దరఖాస్తు చేశారు. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అడ్మిన్ అల్లం భాస్కర్‌కు దరఖాస్తు అందించి ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, కబ్జాలు, పైరవీలకు కేంద్రంగా మార్చిన వర్ధన్నపేటను అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నాయకత్వంలో కాంగ్రెస్ అత్యధిక అసెంబ్లీ స్థానాలను గెలిచి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హనుమకొండ, కాంగ్రెస్ జిల్లాల అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, నాయకులను కలుపుకొని ముందుకుసాగుతానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ శ్రావణ్ పాలూరి, సామ్యూల్, శ్రీనివాస్, రమేష్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. అదేవిధంగా వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎంఏ.పాల్ ఆనంద్‌కుమార్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు.



ఇనగాల వెంకట్రాంరెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని దరఖాస్తు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

'ఇనగాల'కు టికెట్ ఇస్తే గెలిపించుకుంటాం..

గీసుకొండ : పరకాల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇనగాల వెంకట్రాంరెడ్డికి టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దరఖాస్తు చేశారు. నియోజకవర్గం నుంచి పలువురు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు చాడ కొమురారెడ్డి మాట్లాడుతూ.. ఇనగాలకు టికెట్ ఇస్తే గెలిపించుకుంటామని, లేదంటే పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేస్తామన్నారు. నాయకులు కొండేటి కొమురారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్, చొల్లేటి మాధవరెడ్డి, ఎలగొండ ప్రవీణ్‌కుమార్, కొయ్యాడ శ్రీనివాస్, వేణుగోపాల్, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.